కదుల్తున్న కుదురు

చెల్లెలు పెళ్ళిరా అబ్బాయీ. వీలయినంత త్వరగా సెలవు తీసుకొని కనీసం పదిరోజులయినా ముందుగా రా అని ఉత్తరం రాస్తే ఇంకా కొన్ని గంటలలో మగపెళ్ళివారు విడిదిలో దిగుతున్నారనగా కూడా పెద్దకొడుకు సత్యం అంతు లేకపోవడంవల్ల గుమాస్తా రామయ్యగారికి ఒకచెంప కోపమూ మరొకచెంప అవమానమూ ఎక్కువయాయి.

పోనీ సత్యం చేసే ఉద్యోగం తీరికలేని ఉద్యోగమా అంటే అటువంటిదేమీ కాదు. రోజుకు అయిదు గంటల చొప్పున అయిదు రోజులు పనిచేసి వారానికి రెండు రోజులు దర్జాగా సెలవు అనుభవించే పంతులుద్యోగం!

బడిపంతులుద్యోగమంటే గుమాస్తా రామయ్యగారికి అరికాలిమంట నెత్తికెక్కుతుంది. అయినా సత్యం ఆ వుద్యోగమే చేస్తున్నాడు. స్కూల్ ఫైనల్ రెండో సంవత్సరం పాసయి రెండేళ్లు ఖాళీగా వున్నాడు. కొన్నాళ్లు టైపురైటింగూ షార్టుహేండూ నేర్చుకొన్నాడు. ఆతరవాత అవి మానివేసి సంస్కృతం చదివాడు. తెలుగు విద్వాన్‌లో ఒక భాగం పాసయాడు కూడా. ఇంకా నయం. ఆ విద్వానంతా పాసయి తెలుగు పండితుడయాడు కాదు. తెలుగు పండితులన్నా శాస్త్రార్థం చేసే తార్కికులన్నా రామయ్యగారికి చాలా అగౌరవం. బతకలేక బడిపంతులు ఉద్యోగంచేయడమయితే చావలేక తెలుగు పండితుడుద్యోగం చేయడమని రామయ్యగారి అభిప్రాయం. అంతమాత్రాన తెలుగు పాండిత్యమంటే రామయ్యగారికి గిట్టనే గిట్టదనుకు నేరు!

ఆయన పెద్దన్నగారు సుప్రసిద్ధ పండితుడు. రెండవ అన్నగారు సంస్కృతంలోనూ తెలుగులోనూ కూడా పెద్ద కవి. అందాకా ఎందుకూ రామయ్యగారు స్కూల్ ఫైనల్ వరకూ సంస్కృతం చదివాడు. అయినా ఆయనకు తెలుగు పండితులంటే గౌరవంలేదు. వాళ్లందరూ తమ మతమే సరయిన మతమనే దృష్టితో వ్యవహరిస్తారనీ ఎదుటివాళ్ల వాదనలోని తర్కాన్ని అర్థంచేసుకొనడానికి ప్రయత్నించరని గుమాస్తా రామయ్యగారి స్వానుభవం. ఒకసారి ఏదో చిన్న విషయం గురించి అభిప్రాయభేదంరాగా తన రెండవ అన్నగారు తింటూ తింటూన్న విస్తరి వదిలిపెట్టి వెళ్లిపోయాడు. పోనీ ఆ విషయం అటువంటిది. ఆయనకు అంత కోపం వచ్చింది కనుక అలా చేశాడని రామయ్యగారు సరిపెట్టుకొందామనుకొన్నాడు కాని, నలభయి యకరాల సుక్షేత్రమైన మాగాణి పొలం యాభయి వేల రూపాయల రొఖ్ఖమూ వున్న తమ సమష్టి కుటుంబం అంటే రామయ్యగారి అన్నదమ్ములు నలుగురూ కలిసి ఉండలేకపోయారు. తండ్రి బ్రతికిఉండగానే ఆస్తి పంచుకొని ఎవరి పొయ్యి వాళ్లు పెట్టుకొనవలసిన పరిస్థితికి రావడానికి కారణం అన్నలేనని గుమాస్తా రామయ్యగారి అభిప్రాయం. కనుకనే పెద్దకొడుకు సత్యం సంస్కృతం చదువంటే ఆయనకు గిట్టలేదు. బడిపంతులుద్యోగమన్నా గిట్టదు

ఏ. యస్. అవధాని

కాని, తాను ఏం చేస్తాడూ? వాడు ఖాళీగా ఉన్నప్పుడు ఏమీ ఉద్యోగం చూపించలేకపోయాడు. పైగా సంసార భారం ఎక్కువకావడంవల్ల స్థిరాస్తిమీద చెప్పుకోతగ్గంత ఆదాయం రాకపోవడంవల్ల ఇంట్లో అందరిమీదా రామయ్యగారు విసుక్కొన్న మాట నిజమే. ఇంట్లోకి ఏమన్నా తీసుకురావాలంటే ఇంట్లోవాళ్ళని ఏడిపించి ఏడుచెరువుల నీళ్ళు తాగించిన మాటకూడా నిజమే. అటువంటి రోజులలో సత్యం ట్రెయినింగుకు వెళ్ళాడు. వెళ్ళవద్దని ఖచ్చితంగా రామయ్యగారు చెప్పలేకపోయాడు. పైగా నెలకు ఎనిమిదిరూపాయల చొప్పున ట్రెయినింగు చదువుతున్న సత్యానికి పంపించాడు. అట్లా పంపించడానికిగాను ఆయన అనేక అవస్థలు పడవలసి వచ్చింది. ట్రెయనింగు చదివే రోజులలో సత్యానికి ఆయన తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులన్నీ తెలుపుతూ ఉత్తరాలు రాసేవాడు.

పోనీ సత్యం చెడ్డవాడా అంటే రామయ్యగారికి అట్లాగూ తోచదు. చిన్నప్పటినుంచీ తనను చూస్తే భయం. సంతానంలో కల్లా పెద్దవాడు కావటంవల్ల ఇంట్లో తల్లికి చేదోడు వాదోడుగా వుండేవాడు. పిల్లలకు నీళ్ళుపోయడం తల్లి మూడు రోజులూ బయట ఉంటే ఇంట్లో అందరికీ అన్నం వండడంతో సహా అన్నిపనులూ చేసేవాడు. తల్లికి నల్లపాండువవచ్చి ఏడాదిపాటు మంచంలో నుంచి కదలలేకపోతే మలమూత్రాదులు ఎత్తిపోయడంతో సహా అన్నిపనులూ చేశాడు. అందాకా యెందుకూ తనకు జబ్బుచేసినప్పుడు సత్యం ఎంత చాకిరీచేశాడు! ఈ పెండ్లికి పూర్వం అంటే కిందటేడు సరిగ్గా ఇదేరోజులలో రెండవకూతురు బాలింత చావుచస్తే సత్యం వచ్చేవరకూ శవం లేవడానికి వీలయిందా? అటువంటి సత్యమంటే గుమాస్తా రామయ్యగారికి కోపమని ఎవరు అంటారు?? ఇటువంటి సత్యానికి తండ్రి అంటే భయభక్తులూ గౌరవవాత్సల్యాలూ లేవని ఎవరనగలరూ?

రేపు ప్రొద్దున లగ్నం జరుగుతుందనగా ఆ రాత్రి సత్యం వచ్చాడు. వచ్చినప్పటినుంచీ అన్నిపనులూ సత్యమే చేశాడు. అప్పటికి వాడి భార్య సరళ ప్రసవించి ఇరవయిరోజులు. కనుక సరళ పెళ్ళికి రాలేదు. రామయ్యగారికి సరళ రాలేదన్న విచారంలేదు. ఆయనకు కావలసింది సత్యమే. సత్యం తన రక్తంలో రక్తం. కష్టసుఖాలలో తనకు అండదండగా నిలిచాడు పెద్దకొడుకు సత్యం.

లగ్నమయింది. ఒకరోజు పెళ్ళి. ఈ రోజులలో అయిదురోజుల పెండ్లి ఎవరు చేస్తున్నారు కనుక!!

లగ్నమయి అంపకాలు తప్ప మిగతా వివాహతంతు అంతా అయిపోయిన తరువాత, ఆనాటి సాయంకాలం పెండ్లిపెద్దలందరూ తీరిగ్గా కూర్చొనుండగా సత్యం ఇంత ఆలస్యంగా ఎందుకు వచ్చాడన్న విషయం గురించి పంచాయతీ ప్రారంభమయింది.

"అసలు చిట్టిపెళ్లికి రానని ప్రసాదుతో అన్నావుటగా" అన్నాడు రామయ్యగారు.

"అవును అన్నాను" అన్నాడు సత్యం.

"ఏం? ఎందుకన్నావ్" అన్నాడు సత్యం పెద్దతమ్ముడు.

"నువుఉండరా...మరి చిట్టిపెళ్లి చేస్తి

గాని ఈ యింట్లో అన్నం తినని భాస్కరంతో అన్నాపుటగా" అన్నాడు రామయ్యగారు.

"ఆఁ అన్నాను." అన్నాడు సత్యం.

"అబ్బాయీ నీ పద్ధతి వీళ్ళకు గిట్టడం లేదు" అన్నాడు రామయ్యగారి చివరి అన్నగారు.

సత్యం మాట్లాడలేదు. మాట్లాడేందుకు ఏమి ఉన్నదిందులో????

రామయ్యగారు కొంచెంసేపు పెద్ద కొడుకు ముఖంలోకి చూచాడు. ఆ ముఖంలో దేనికోసమో ఆయన వెతికాడు. ఆఖరికి అన్నాడు గదా "అసలు రానే రావేమో అనుకొన్నాను. మీ మామయ్య నీకోసం వస్తానన్నాడు. ఇక రావని రూఢి చేసుకొని బయలుదేరబోతుండగా వచ్చావ్. మీ అమ్మ ఇంటినబడి రాగాలు ప్రారంభించింది. ఇదంతా ఏమిటి?" అన్నాడు రామయ్యగారు.

నిజమే ఇదంతా ఏమిటి అనిపించింది సత్యానికి కూడా. పెళ్ళి చేసుకోవలసింది చిట్టి. చేసేవాళ్లు ఉండనే ఉన్నారు. చూచి ఆనందించడానికి కావలసినంతమంది వచ్చారు. తను రాకపోవడాన్ని గురించి ఇంత ఆందోళన దేనికో?? తను పెద్ద కొడుకు. తన రాకవల్ల, శుభకార్యంలో తాను పాల్గొనటంవల్ల తల్లిదండ్రుల హృదయాలు సంతోషిస్తవని సత్యానికి తెలియని విషయంకాదు. అయినా ఇదంతా ఏమిటి అనిపించింది సత్యానికి!

"చిన్నన్నయ్య నీకోసం బెజవాడ వెళ్ళి వచ్చాడు తెలుసా" అన్నాడు మూడోవాడు అంటే సత్యం రెండవ తమ్ముడు.

సత్యం వాడివంక జాలిగా చూస్తూ "అట్లాగా తెలియదు" అన్నాడు.

"వదిన చెప్పలేదా?" అన్నాడు చిన్నవాడు.

"చెప్పలేదు." అన్నాడు సత్యం విసుగ్గా.

"అంత విసుగు దేనికి? నీకు వ్యక్తిత్వం ఉంటే మాకూ ఉన్నది. నీకోసం వచ్చిన వాళ్లను అంత అమర్యాద చేయటం బాగా లేదు" అన్నాడు మూడోవాడు.

రామయ్యగారు సత్యంవంక ఆదుర్దాగా చూస్తున్నాడు. కథ పాకంలో పడుతున్నదని పెండ్లికి వచ్చిన పెద్దలందరూ అక్కడికి విచ్చేశారు.

"ఎవరు ఎవరిని అవమానించారు?" అన్నాడు సత్యం.

"అది సరేకాని, బాబు భారసాల అని నాన్నకు ఎందుకు రాయలేదు నువ్వు. నువ్వేమో భారసాల అని రాయకపోతివి. ఆయనేమో ఊరికే నూనెలో ముఖం చూచుకుంటారు కాబోలునని వట్టిచేతులతో అక్కడికి పోచ్చాడు. తీరా మీ ఇద్దరూ పీటల మీద కూచుంటే మీకు ఏమీ ఇవ్వకపోతే ఆయనకు ఎంత బాధగా ఉంటుందీ?"

సత్యం మాట్లాడలేదు? ఏమి మాట్లాడుతాడు? కోపం ఎక్కువయింది. నిర్లక్ష్యం కూడా జాస్తి అయింది.

"ఏమిట్రా పెద్దవాడా అన్నింటికీ అట్లా తెల్లంకొట్టిన రాయల్లే చూస్తూ ఊరుకుంటావేం?" అన్నాడు సత్యం మేనమామ మూర్తి.

"ఏం చెయ్యమంటావ్ మరి" అన్నాడు సత్యం.

"పెండ్లికి రావని ఎందుకు అనవలసి వచ్చింది? భారసాల చేస్తున్నావని ముసలాయనకు ఉత్తరం ఎందుకు రాయలేదు?" అన్నాడు మూర్తి.

సత్యం విన్నాడు. రామయ్యగారు వాడి ముఖంలోకి చూచాడు దేనికోసమో ఆ ముఖంలో వెతికాడు. కాని, సత్యం జవాబు చెప్పలేదు. ఏమి చెబుతాడు కనుక!!

"అదంతా అట్లావుంచు. నువ్వు ఎక్కడున్నావో చెప్పమంటే వదిన ఎందుకు చెప్పలేదూ?" అన్నాడు సత్యం పెద్ద తమ్ముడు.

"నేను ఎక్కడ ఉంటాను? ఉద్యోగం వదిలి దేశాంతరం ఇంకా వెళ్లలేదుగా" అన్నాడు సత్యం.

"అదేమిటి? అడిగినదానికి సమాధానం చెప్పకుండా డొంకతిరుగుడుగా మాట్లాడతావేం?" అన్నాడు ఆఖరివాడు భాస్కరం.

"ప్రసాదు ఉన్నాడా? ఉంటే ఇటు పిలుచుకురా" అన్నాడు సత్యం భాస్కరం వంక చూచి. భాస్కరానికి సత్యమంటే భయం. కనుక వాడులేచి వెళుతూండగా "ఇప్పుడు వాడుకూడా ఎందుకులే" అన్నాడు రామయ్యగారు.

"సరిపోయిందా? ఇక నేను నాన్నకు రాసిన లెటర్ ఎక్కడున్నదో తీసుకురా" అన్నాడు సత్యం మళ్ళీ.

"ఇప్పుడు అది ఎక్కడున్నదో ఎవరు వెతుకుతారు" అన్నాడు రామయ్యగారు సంతృప్తిగా సత్యం ముఖంలోకి చూస్తూ.

"అయిందా? నాకు టైమయింది. రేపు సెలవులేదు. వెళతా మరి. భాస్కరం నా సంచీ తీసుకువస్తావా?" అన్నాడు సత్యం.

"అదేమిట్రా అప్పుడే వెళతానంటావ్? రాత్రికి చిట్టెని అత్తవారింటికి పంపించవద్దూ మరి." అన్నాడు మూర్తి.

"పంపించడానికి పెద్దలందరూ మీరున్నారుగా. నాకు రేపు బడిఉన్నది. ఇవాళ ఒక్కరోజే సెలవు ఇచ్చారు. అవసరమయినప్పుడు రాకుండా ఉండను. కాని, మిమ్మల్ని సంతోషపెట్టడానికి మాత్రం రాలేను." అంటూ సత్యం భాస్కరం తెచ్చిన సంచీ పట్టుకొని బయలుదేరాడు.

2

"కాఫీపొడి అయిపోయింది" అన్నది సరళ.

"తెస్తాను." అన్నాడు సత్యం ఏదో పుస్తకం చదువుతూ.

"బియ్యం ఇవాల్టికి వస్తయి."

వంశపారంపర్య వైద్యులు: Dr. ఎస్. శంకున్ని మేనన్ L. I. M

★ కదుల్తున్న కుదురు ★

3

"అట్లాగా కుటుంబయ్యగారింటికి ఖబురు చెయ్యకపోయావా?"

"ఏమని ఖబురుచేసేది? ఇప్పటికే వాళ్ళకు ముప్ఫయిదాకా ఇవ్వాలి."

"ముప్ఫయ్యా? ఏ నెల డబ్బు ఆ నెల ఇస్తూనే ఉన్నాంగా? ఇంత అప్పు ఎందుకయిందీ?"

"కిందటి నెలలో పది బాకీపెట్టారా. ఆ కిందటినెల పది బాకీపెట్టారా. పది రోజులనాడు పదిరూపాయల బియ్యం తెచ్చావా?"

"ఏం తేవడమో ఏమిటో" "అందుకే ఈ గొడవంతా నాకు వద్దు. అదంతా మీరే చూడండి. తీసుకువస్తే వండుతాను. లేకపోతే లేదు."

సత్యం చదివే పుస్తకం టేబుల్ మీద పడేసి "నన్నేం చెయ్యమంటావ్?" అన్నాడు సరళవంక కోపంగా చూస్తూ.

"బియ్యం అయిపోయాయన్నాను. నేను మిమ్మల్ని ఏమీ చెయ్యమనలేదు" అన్నది సరళ.

"ఇవాళ ఇంకా పదో తేదీయే గదా. ఇంతలో డబ్బు ఎక్కడినుంచి వస్తుందీ?" అన్నాడు సత్యం.

"నేను మిమ్మల్ని డబ్బు అడగలేదు. పిల్లలకూ నాకూ నగలు చేయించమని గొడవ పెట్టలేదు. బియ్యం అయిపోయాయన్నాను. డబ్బు ఎక్కడినుంచి వస్తుందీ అంటే నేనేం చెప్పేది?"

"అవును నువ్వేం చెపుతావ్? అవి అయిపోయాయి ఇవి అయిపోయాయంటావ్?" అన్నాడు సత్యం కోపంగా.

"అంత బిగ్గరగా అరుచుకుంటారు దేనికి?"

"అవును నువ్వన్నది బాగానే ఉన్నది. నేను మళ్ళీ సమాధానం చెపితే అరుచుకోటమవుతుంది."

"బియ్యేపరీక్షకు కట్టిన డబ్బు పంపించమని మా అన్నయ్య ఉత్తరం రాశాడు. నా వంట్లో ఏమీ బాగుండడంలేదు. డాక్టరుకు ఎప్పుడు చూపిద్దాం" అన్నది సరళ.

సత్యం మాట్లాడలేదు. మాట్లాడేందుకు ఇందులో ఏమున్నది కనుక. కోపం తగ్గింది. సరళవంక చూశాడు. సరళ చెప్పినదంతా నిజం. ఇంట్లో బియ్యం అయిపోవస్తున్నవని తనకు తెలుసు. బాబు పుట్టిన తరువాత సరళ ఆరోగ్యం నానాటికి క్షీణించిపోతున్నదని కూడా సత్యానికి తెలుసు. బియ్యం, కాఫీపొడి మొదలయినవి కొనడానికి డబ్బు కావాలి. వంద రూపాయల జీతం వచ్చి ఇంకా పదిరోజులు కాలేదు. డబ్బుంటేనేగాని ఇవన్నీ పరిష్కారం కావు. కాని, డబ్బేదీ? డబ్బు ఎట్లా సంపాదించాలి? సంపాదించిన డబ్బు చాలకపోయేనే? కనుక సరళవంక చూస్తున్న సత్యానికి దిగులు వేసింది. దిగులు కాదు భయం పుట్టుకొచ్చింది. అయోమయంగా మళ్ళీ సరళవంక చూచాడు. సరళ వంట ఇంట్లోకి వెళ్ళింది.

సత్యం ఆలోచిస్తున్నాడు. ఏమి ఆలోచనలవి? ఆలోచించడానికి ఏమి ఉన్నది ఇందులో? డబ్బు కావాలనే విషయం గురించి ఆలోచించనక్కరలేదు. బాకీలు తీర్చాలనే విషయం ఆలోచించనవసరం లేదుగదా? మరి దేన్ని గురించి ఆలోచించాలి? డబ్బు గురించి ఆలోచించాలి. కాదు - డబ్బు సంపాదించడం ఎట్లాగో ఆలోచించాలి. అంతలో మళ్ళీ సరళ వచ్చింది. చిరునవ్వుతో సత్యం అన్నాడుగదా. "సరళా...ఏం చెయ్యమంటావ్ చెప్పు. చూస్తున్నావుగదా? కాఫీ మానేశాను. రెండుజతల గుడ్డలతో రోజులు నెట్టుకువస్తున్నాను. సంపాదన చాలటంలేదు. మరి నువ్వుకూడా నన్ను రాపాడితే ఏంచెయ్యను చెప్పు"

"అవునవును అనండి. రాపాడుతున్నాను. కనీసావసరాలకు కావాలని అడగటంకూడా రాపాడడమే. పిల్లల గుడ్డలు పేలికలయాయి. రెండు చీరలతో మెళ్ళో మంగళసూత్రంతో..."

"అవును. నువ్వు చెప్పేదంతా నిజమే. నన్నేం చెయ్యమంటావ్ చెప్పు."

"చేసినవన్నీ నేను చెయ్యమంటేనే చేశారా? దేనికయినా చేసుకు పుట్టాలంటారు. ఈ యేడు కూడా వాళ్లు ఏమీ ఇవ్వనన్లేనా?"

"ఉత్తరం రాశాను."

"ఉత్తరం అయిదేండ్లనుంచీ రాస్తూనే ఉన్నారు."

"అయితే వాళ్లు ఎప్పుడూ ఏమీ ఇవ్వలేదంటావా?"

"ఇచ్చారు లెద్దురూ. ఇప్పుడు పది అప్పుడు పాతికానూ? మిగతావాళ్ళందరికీ అన్ని ముద్దుముచ్చటలూ జరిపినవాళ్ళకు నా దగ్గరికి వచ్చేటప్పటికే చేతులు రావు కాబోలు. ఇంతకూ నా రాత. ఒకళ్లనని ప్రయోజనం ఏమిటి?"

అంతలో ఎవరో స్నేహితుడు రావడం వల్ల సత్యం బయటికి వెళ్ళాడు.

3

"ఈ యేడయినా పెద్దన్నయ్యకు ఏమీ పంపించవా" అన్నాడు ఆఖరివాడు భాస్కరం గుమాస్తా రామయ్యతో.

"ఏం పెద్దన్నయ్య సంగతి నీ కెందుకూ" అన్నాడు మూడోవాడు.

"ఎందుకా? ఎనిమిదేండ్లనుంచీ చూస్తున్నాను. వాడు రానంతవరకూ రాలేదు రాలేదు అని గోలచేస్తారు. వస్తే ఎప్పుడు వెళతాడా అన్నట్లు చూస్తారు. ఈ యేడు పంట డబ్బులో మీ అందరూ తలా కాస్తా తీసుకున్నారుగా పెద్దన్నయ్యకు కూడా కొంచెం పంపించండి" అన్నాడు భాస్కరం.

గుమాస్తా రామయ్యగారు భాస్కరం వంక కన్ను ఆర్పకుండా చూడటమే తప్ప ఏమీ మాట్లాడలేదు. భాస్కరం చెప్పింది నిజమే. ఏదో ఒకటిరెండుసార్లు తప్ప సత్యానికి తాను ఏమీ ఇవ్వలేదు. వాడంతట వాడు కష్టపడి ఉద్యోగం చేస్తూ బియ్యే పాసయాడు. ముగ్గురు పిల్లలనీ రోగిష్టి పెళ్లాన్ని పోషిస్తున్నాడు. సమిష్టి కుటుంబంవల్ల పొందవలసినంత ప్రయోజనం సత్యం అనుభవించలేదు. మామూలు రోజులలో ఎటూ తాను సత్యానికి డబ్బు ఇవ్వలేదు. కనుక పంటరోజులలో నయినా కొంచెం పంపించడం న్యాయమే. కాని, డబ్బు ఏదీ? అప్పులన్నీ తీర్చితే మిగిలేదేమిటి? అవన్నీ అట్లా ఉంచు. డబ్బు కావలసినవాడు సత్యం స్వయంగా ఎందుకు రాడూ? ఉత్తరం రాయడం ఏమిటీ? ఇప్పటికి నాలుగేండ్లయింది కదా ఇంటికి వచ్చి. ఎంత మద్రాసయితే మాత్రం ఆరునెలలకొకసారి కాకపోయినా ఏడాదికొకసారయినా కనీసం ఈ డబ్బుకోసమయినా ఇంటికి రారాదా? అంత ముఖం చూపించరాని తప్పు తనేమి చేశాడు అనుకొంటున్నాడు రామయ్యగారు.

"ఇట్లాగే మీనమేషాలు లెక్కపెడుతూ ఆ వచ్చింది కాస్తా ఖర్చుచేస్తారు. ఆ తరువాత పంపించడానికి డబ్బు ఏదీ అంటారు. చిన్నన్నయ్యకి రెండు వందలు ఇచ్చారుగదా? పెద్దన్నయ్యకు నాలుగేండ్లనుంచీ దమ్మిడీ ఇవ్వలేదుగదా ఈయేడు వంద రూపాయలు ఎందుకు పంపించరాదూ?" అన్నాడు భాస్కరం మళ్ళీ తండ్రివంక కోపంగా చూస్తూ.

"మరి ఈ అప్పు లెవరుతీరుస్తారూ?" అన్నాడు మూడోవాడు.

"ఈ అప్పులు చిన్నన్నయ్యకు డబ్బు ఇచ్చేటప్పుడు అడ్డంరాలేదా" అన్నాడు భాస్కరం.

"అది వేరేసంగతి. చిన్నన్నయ్య సమిష్టి కుటుంబానికి చాలా డబ్బు ఇచ్చాడు

తెలుసా? చిన్నవదినె ఇంట్లో ఉండి అందరికీ చాకిరీ చేసింది." అన్నాడు మూడవవాడు.

"మీరు పెద్దన్నయ్యను ఇంటికి రాని వ్వారా అసలు? జబ్బుతో వాడు ఇంటికి వస్తే ఈ కొంపలో వాడిమీద విసుక్కోని వాళ్లెవరో చెప్పండి. పైగా అంత జబ్బులో పోయి పెళ్ళాన్ని తీసుకురమ్మన్నారు. తీసుకొచ్చిన తరువాత అనవసరమయిన అల్లరంతా చేశారు. ఇంకా పైగా ఏమిటో చెప్పొస్తారేమిటి?"

భాస్కరం చెపుతున్నదంతా నిజమనిపించింది రామయ్యగారికి.

"వాడికి డబ్బు పంపిస్తే నీ చదువుమాటేమిటి? నీ పెళ్ళిసంగతేమిటు?" అన్నాడు రామయ్యగారు.

"నా సంగతి నాకు వదిలివెయ్యండి. పెద్దన్నయ్యకు డబ్బు పంపించండి."

"అదికాదురా బాచీ. డబ్బు కావలసినవాడు వాడే ఎందుకు రాలేదూ?" అన్నాడు రామయ్యగారు.

"పైగా అదొక దండగ. మద్రాసునుంచి ఇక్కడికి రావటం, డబ్బంతా ఖర్చయిందని మీరు చెప్పటం నీళ్ళు నములుతూ వాడు తిరిగి వెళ్లడం ఎందుకొచ్చిన గోల ఇది. ఎవరికి వచ్చేది వాళ్లకు ఇచ్చివెయ్యరాదూ? ఎటూ పెద్దవాళ్ళిద్దరూ విడిగానే ఉంటున్నారుగా" అన్నాడు భాస్కరం.

"అంటేందయ్యా అన్నగారి మతం. ఆయనో పెద్ద విప్లవవాది. మళ్లీ ఈయనగారూ అదే దోవలో తయారవుతున్నాడు" అన్నాడు రామయ్యగారు.

"అదంతా ఇప్పుడెందుకులే, ఏదీ వంద రూపాయలిటియ్. పెద్దన్నయ్యకు మనియార్డరు వేసివస్తా" అన్నాడు భాస్కరం.

ఇక్కడెక్కడుందీ డబ్బు" అన్నాడు రామయ్యగారు.

"ఈ కొంపలో ఇదే పెద్ద గోల. దీనివల్ల ఎవరికీ మనశ్శాంతి లేకుండా పోతున్నది" అన్నాడు భాస్కరం.

"ఎవరిచేతనయింది వాళ్లు సంపాదించుకొంటున్నారుగా" అన్నాడు మూడవవాడు.

"అరేయ్. అనవసరంగా మాట్లాడకు. ఒకప్పుడు పెద్దన్నయ్యకు కూడా చిన్నన్నయ్య ఈ శ్రీరంగనీతులే చెప్పాడు. ఆతరువాత చిన్నవదినెమీద మనం ఎన్ని అభాండాలు వేశాం. నిలుచున్నవాణ్ణి నుంచోన్నట్లు వేరే కాపరం ఉండమని చెప్పామా లేదా? పెద్దన్నయ్య డబ్బు ఇవ్వలేదు. అందుకని చెడ్డవాడయాడు. డబ్బు ఇచ్చిన చిన్నన్నయ్య కూడా ఎందుకు చెడ్డవాడయాడూ?" అన్నాడు భాస్కరం.

"ఇదంతా నాకెందుకు చెప్పు." అన్నాడు మూడవవాడు.

"ఇప్పుడు అనవసరమేలే. ఒకనాడు అవసరమవుతయ్. అప్పుడు బాధపడవద్దని ఇప్పుడే చెబుతున్నాను. మీరు పెద్దన్నయ్యకు డబ్బు పంపించలేదు. ఇది గుర్తుంచుకోండి. నేను ఇక ఈ యింట్లో మంచినీళ్ళు కూడా తాగను" అంటూ భాస్కరం లేచి పోయాడు.

4

"ఇంత జ్వరం వస్తుంటే నాకు ఎందుకు రాయలేదు" అన్నది సరళ సత్యానికి కాఫీ అందిస్తూ.

"రాయలేదు. నువ్వు వచ్చి మాత్రం ఏం చేస్తావ్.?" అన్నాడు సత్యం.

"అంత మరీ ఎక్కువగా వుంటే ఓ నెల రోజులు సెలవు పెట్టి బెజవాడ రమ్మన్నాడు మా అన్నయ్య. ఏమంటారూ?"

సత్యం మాట్లాడలేదు. ఏమి మాట్లాడతాడు? మాట్లాడడానికి ఏమున్నదిందులో?

సత్యం తాగిన గ్లాసు తీసుకొని, వస్తున్న కన్నీళ్ళను బయటికి రాకుండా ఆపుకొంటూ సరళ వంటఇంట్లోకి వెళ్ళింది. పిల్లలు అన్నాలు తింటున్నారు. సత్యం కొంచెంసేపు అటూ యిటూ తిరిగి ఆఫీసుకు వెళ్ళడానికి బయలుదేరుతున్నాడు.

అంతలో సరళ వచ్చింది.

"ఇవాళకూడా ఆఫీసుకు వెళ్ళవలసిందేనా?" అన్నది.

"ఇవాళకూడా అంటే." అన్నాడు.

"ఆ చెమటలు చూడండి. అమ్మయ్యో కాళ్లు చల్లగా నీటికుండల్లే ఉన్నయ్. డాక్టరు కెవరికన్నా చూపించండి... నామాట వినండీ"

"సరళా..."

"సరళా...సరళా...సరళ ఏంచేస్తుందీ? ఏం చేయగలుగుతుందీ? నాకోసం కాకపోయినా ఈ పిల్లలముఖం చూచి అయినా డాక్టరుకు చూపించండీ!"

"డాక్టరుకు చూపించాలంటే డబ్బు కావాలి వచ్చేడబ్బు ఈ యింటి అద్దెకూ ఇంట్లో కనీసావసరాలకే చాలటంలేదు. ఇక మందులకుకూడా డబ్బు ఎక్కడినుంచి వస్తుందీ?"

"ఇంతకన్నా ఒకప్పుడు మనసంగతి బాగా ఉన్నది కనుకనా? అట్లా అని రోగం ముదరపెట్టుకుని ఎవరికొంప ఆర్పుదామనుకున్నారూ?? నామాట విని డాక్టరు దగ్గిరికి వెళ్లిరండీ" అని సరళ రుద్ధకంఠంతో. పెట్టెలో నుంచి పదిరూపాయలు తీసి ఇచ్చింది.

"ఎక్కడివీ" అన్నాడు సత్యం.

"మా అన్నయ్య పిల్లలకు ఇచ్చాడు."

"మరి చార్జీలు పంపిస్తేనేగాని రావడానికి వీలుకాదని రాశావ్."

"అవును రాశాను. పిల్లలకు తలా రెండూ ఇవ్వండి. అవి పెట్టుకుని మా యింటికి వెళతాను అని చెప్పడం చేతకాలేదు. అదంతా తరువాత మాట్లాడుదాం. ముందు మీరు డాక్టరు దగ్గరికి వెళ్లిరండి అన్నది సరళ.

వెళ్లకేం చేస్తాడు సత్యం! వెళ్ళినా తరువాత డాక్టరు చెప్పినట్లు పదిరోజులు సెలవు పెట్టక తప్పేదేమున్నది. కొత్తవాడివి. జీతంమీద సెలవు ఇవ్వడానికి వీలులేదని కంపెనీవాళ్లు జీతం నష్టంమీద మాత్రమే సెలవు ఇస్తేమాత్రం చేసేదేమిటి?

5

"పెద్దవాడు నీ పెళ్లికి కూడా రాలేదు. చూశావా?" అన్నాడు రామయ్యగారు భాస్కరంతో.

"ఎట్లా వస్తాడూ? ఎల్లుండి పెళ్ళి అని ఇవాళ టెలిగ్రాం ద్వారా డబ్బు పంపిస్తే మాత్రం సెలవు దొరకాలా? అక్కడినుంచి ఇక్కడికి రావటమంటే మాటలా? అయినా వాడు రాకపోయినంత మాత్రాన మనకేం తక్కువయింది కనుక" అన్నాడు భాస్కరం.

"మహా చెబుతున్నావ్‌గాని పెళ్ళికి వెళ్ళాలంటే నాలుగు రోజులు సెలవు ఇవ్వకపోయారేం" అన్నాడు రెండవవాడు.

"వాడికి మనమంటే ఇష్టంలేదు. ఇది ఇవాల్టిదా నిన్నటిదా? పదేండ్లనుంచీ విడిగా ఉంటున్నాడు" అన్నాడు మూడవవాడు.

"మంచికిగాని, చెడుకుగాని ఇదివరకు పెద్దన్నయ్యరాని దెప్పుడు చెప్పండి." అన్నాడు భాస్కరం.

"రావడం అనేది ఎవరినో ఉద్ధరించడానికయినట్లు మాట్లాడతావేమిటి? మేమందరం రావడంలేదూ? మంచి చెడులా, కష్టసుఖాలా అందరంకలిసి

అబలసుధ

స్త్రీ కుసుమ వ్యాధులు. అకాల బహిష్టు, ఋతుబద్ధము. ఋతుశూల. ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ కాళ్లు లాగుట, మనస్తిమితము లేకపోవుట. నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత. మలబద్ధము, హిస్టిరియా మొ॥ హరించును.

సీసా రు. 3/- వి. పి. రు. 1/-

ఇండియన్ మెడికల్ హౌస్

లక్ష్మీ టాకీసు రోడ్డు - విజయవాడ-2.

★ కదులుతున్న కుదురు ★

అనుభవించాలి కదా." అన్నాడు రెండవ వాడు.

"వాడు వచ్చి మిమ్మల్ని ఉద్ధరించాడని నేను అనలేదు. కాని, వాడు రాలేదని వాడిమీద నెపమెన్ని, మీ బుర్రలు పాడు చేసుకోవడం ఎందుకూ? ఇక మీ అందరూ వస్తున్నామంటున్నారు. మీ అందరిమాదిరి గానే వాణ్ణి చూచారా? మంచి చెడులూ కష్టసుఖాలను అందరం కలిసి అనుభవించా లంటున్నారు. వాడికి ఇప్పుడు అయిదు గురు పిల్లలు కదా? ఒక్కనాడయినా అమ్మ వదినె ముఖాన బొట్టుపెట్టి గుడ్డ ముక్క ఇచ్చిందా? వాడి పిల్లలు ఎంత ముద్దు వస్తూంటారూ? వాళ్ళకయినా మనం ఒక్క దమ్మిడీ ఇచ్చామా? అవన్నీ అట్లా ఉంచండి. వాడికి జబ్బుచేసి కొంచెం డబ్బు పంపించమని రాస్తే ఏమన్నాం? ఉద్యోగం పోయింది కొంచెం సహాయం చేయమంటే ఏమన్నాం?" అన్నాడు భాస్కరం.

"అందుకే నువు చాలా జాగ్రత పడుతున్నావ్ గా?" అన్నాడు రెండవవాడు.

"అవును మీ సంసారాలన్నీ చూచిన తరువాతనయినా జాగ్రత పడకపోతే నేను వొట్టి తెలివితక్కువ దద్దమ్మనన్న మాట" అన్నాడు భాస్కరం.

"మరి నా మాట? నేను ఇవాళ వెళుతున్నాను. నన్ను ఏలూరు ట్రాన్సుఫర్ చేశారు. నాకు రాజమండ్రిలో మూడువందలదాకా అప్పులున్నాయ్. కనీసం రెండువందలయినా అవసరంగా కావాలి" అన్నాడు రెండవవాడు.

భాస్కరం మాట్లాడలేదు. మూడవ వాడు ఇంటి కప్పువంక చూస్తున్నాడు.

"డబ్బేదిరా? ఇవ్వడానికి" అన్నాడు రామయ్యగారు.

"డబ్బేదంటే నేనేం చెప్పేది? నాకు కావాలి. నా దగ్గరుంటే మీకు ఇవ్వలేదా? ఎక్కడున్నా తెచ్చి ఇవ్వండి. భాస్కరానికి నాలుగు వేల రూపాయలు కట్నంగా ఇచ్చారుగా. అందులో కొంచెం ఇవ్వండి" అన్నాడు రెండవవాడు.

"నాలుగువేలు కట్నమిస్తే ఏమిమిగిలింది. వెయ్యిరూపాయలు పిల్లనగలకింద ఇచ్చాం గదా? భాస్కరం వెయ్యిరూపాయలు ముందుగానే తీసుకుని బాంకులో వేసుకున్నాడుగదా? పెండ్లి ఖర్చుకింద మిగతాదంతా ఖర్చయింది." అన్నాడు రామయ్య గారు నిర్లిప్తంగా.

"అయితే నన్నేం చెయ్యమంటావు ఇప్పుడు. ఎక్కడున్నా అప్పుతెచ్చి ఇవ్వండి" అన్నాడు రెండవవాడు.

"ఇక నేను అప్పుచెయ్యను, చెయ్యలేను. రెండునెలల్లో రిటయిరవుతున్నాను. నాకెందుకు వచ్చిన గొడవ?" అన్నాడు రామయ్యగారు.

"అంటే మీకు కోపం వస్తుంది గాని. పిల్లకి నగలకింద అయిదు వందలు ఇస్తే సరిపోకపోయిందా?" అన్నాడు రెండవవాడు.

"అది నీకు అనవసరం. వాడికి నాలుగు వేలు కట్నం ఇస్తారని మనం అనుకొన్నామా? వాళ్ళు అంత కట్నం ఇచ్చినప్పుడు వెయ్యిరూపాయలయినా నగల కింద ఇవ్వకపోతే బాగుంటుందా?" అన్నాడు మూడవవాడు.

"ఆ బాగుండకపోవటం అనేది ఇవాళనే వచ్చిందేం? మీ చిన్న వదినె నగల సొమ్ముతో సహా నా సంపాదనంతా వాడు కొన్నినాడు ఈ ఆలోచన ఏమయిందేం?" అన్నాడు రెండవవాడు.

రామయ్యగారికి భయం ఎక్కువయింది. రెండవవాడు చెప్పిందంతా నిజమే తాను డబ్బు ఇవ్వలేనిమాటకూడా నిజమే. ఏం చెయ్యలో తోచక కోపంతో అన్నాడు గదా."

"అనవసరంగా మాట్లాడకు. నువ్వూ నీ పిల్లలూ తక్షణం బయటికి వెళ్ళండి. చేతనయింది చేసుకోండి."

"అట్లాగే వెళతాను. నాకు డబ్బు కావాలి. అనిమాత్రం మరిచిపోకండి" అని రెండవవాడు నుంచున్నవాడు నుంచున్నట్లు పెళ్ళాం బిడ్డలను తీసుకుని రైలుకు వెళ్లాడు.

6

"ఈ రోజయినా వాళ్ళు ఏమన్నా ఇస్తారేమో" అన్నాడు సత్యం బెజవాడలో సరళ అన్నగారి ఇంట్లో.

"వాళ్లింతట వాళ్లు ఇవ్వరు" అన్నది సరళ.

"అయితే..."

"అయితే గియితే అని పదిహేనేళ్ళ నుంచీ నెట్టుకువస్తున్నారు. ఉద్యోగం చేసే టప్పుడే లేనిది ఉద్యోగంనుంచి రిటయిరయిన తరువాత వాళ్ళంతట వాళ్లు మిమ్మల్ని పిలిచి మొహాన బొట్టుపెట్టి డబ్బు ఇస్తారనుకోవటం శుద్ధ పొరపాటు. చేయగలిగితే ఏమన్నా చేసుకోవాలి. లేకపోతే లేదు" అన్నది సరళ భోజనాల దగ్గర.

"కంకిపాడు వెళ్ళివస్తాను" అన్నాడు సత్యం.

"వెళ్ళి ఏం చేస్తారూ?" అన్నది సరళ

"ఏదో చేస్తాను. చూస్తూవుండు" అన్నాడు సత్యం.

"చూస్తూ వుండక నేను చేసిందేమున్నది లెండి. ఆయనకూడా ఇవాళనే కంకిపాడు

అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు.(Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము. దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)

నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, నిర్వీర్యత, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 15 అ.

పి. సి. వి. & కంపెని. "ఆయుర్వేదసమాజం"

పెరిదేపి- నెల్లూరు జిల్లా.

వెళ్ళారట. అనవసరంగా ఆయనతో తగాదా పడవద్దు." అన్నది సరళ.

"తగాదా పడకపోతే మనకు రావల సింది రాదన్నావుగా మరి."

"నేను అనటం ఏమిటి? తగాదా పడమన్నానా మీతో మానివెయ్యండి. మీరు కంకిపాడు వెళ్ళవద్దు. పైగా ఇదంతా నేను చేయించానని వాళ్లు తిడుతున్నారు."

భోజనాలయినతరువాత బెజవాడనుంచి సత్యం బస్సులో కంకిపాడు బయలుదేరాడు. నాన్నను చూచి పదిహేనేళ్ళయింది. అందరూ కలిసి కూర్చుని చీట్లాడి ఇరవయ్యేండ్లయింది. ఈ జీవితంలో ఎన్ని మార్పులో? ఎన్ని బాధలో? ఇప్పుడు తనకు అయిదుగురు పిల్లలు - పెద్దది ఆడపిల్ల స్కూలు ఫైనల్ చదువుతున్నది. రెండవవాడు అయిదవ ఫారం చదువుతున్నాడు. వాళ్ళకు పెళ్లి చెయ్యాలి ఉద్యోగందొరికే చదువు చెప్పించాలి. తన వొంట్లో ఓపిక తగ్గుతున్నది. నాన్న రిటయిరయినాడు. ఫించను వస్తున్నది మూడవ వాడిదగ్గర ఉంటున్నారు డబ్బు చాలుతున్నదో లేదో. ఎంత అవస్థపడుతున్నారో. భాస్కరం భార్య ఇంకా కాపురానికి రాలేదు. అయినా వాడు విడిగా ఉంటున్నాడు. ఏదో ఉద్యోగం చేస్తూ చదువుకున్నాడు. తన తరువాతి వాడికి నలుగురు పిల్లలు. తాలూకాఫీసు గుమాస్తా ఉద్యోగం. ఆ జీతం రాళ్ళు ఏమూలకు?! కంకిపాడులో వున్న నాలుగు ఎకరాలూ అందరూ తలా కొస్తా పంచుకుంటే ఎంతవస్తుంది! ఈ కొస్త భాగ్యానికి ఎన్ని మనస్తాపాలు పెంచుకున్నారు? ఏమయినాసరే ఇదేదో తేల్చివెయ్యాలనుకుంటూ సత్యం బస్సుదిగి పొలం చేసే రైతు ఇంటికి వెళ్ళాడు

రైతు ఇంట్లో లేడు పొలం వెళ్ళాడు. రైతు బావమరది సత్యాన్ని పొలందగ్గిరికి తీసుకువెళుతూండగా దోవలో రైతు ఎదురయాడు. రైతు వెనుకగుమాస్తా రామయ్యగారున్నారు రామయ్యగారు సత్యాన్ని పలకరించలేదు. సత్యం ముఖంలోకి చూడలేదు సత్యం రామయ్యగారి వంక ఆశగా చూశాడు రామయ్యగారు ముఖం అటు తిప్పుకున్నాడు.

"ఏం కోటయ్యా మహసూలయాయా" అన్నాడు సత్యం.

"అయినయ్యండి. కిస్తీ నన్ను కట్టమన్నారు మీ నాన్నగారు" అన్నాడు కోటయ్య

"గింజలు అమ్మావా?" అన్నాడు సత్యం.

"ఆ అమ్మాను. మీ నాన్నగారు అమ్మమన్నారు. పుట్టి 170 రూపాయలకాడికి అమ్మాను."

"మరి నాకు రెండువందలు కావాలి."

"మీ నాన్నగారుండారుగా అడగండి. ఇవ్వమంటే ఇస్తాను."

"ఆయన ఇవ్వొద్దంటే ఇవ్వవా?" అన్నాడు సత్యం.

"ఇవ్వద్దని ఎందుకంటారూ?"

"అంటారో అనరో అది వేరేసంగతి రెండు వందల రూపాయలు ఇస్తావా? ఇవ్వవా? ఈ యేడే కాదు, వచ్చే యేటినుంచీ మొత్తం అయిదు వాటాలుచేసి నా వాటా నాకు డబ్బు పంపిస్తావా? పంపించడానికి నీకు వీలు లేకపోతే నేను పొలం ఇంకొకరికి ఇచ్చుకోవలసి వస్తుంది" అన్నాడు సత్యం.

"ఇద్దరూ ఈడే ఉండారుగా అనుకోనేదేదో మీ యిద్దరూ అనుకుంటే నా చిక్కు తీరుద్దిగా" అన్నాడు కోటయ్య.

"అనుకోటమూ లేదు ఏమీ లేదు. నువ్వు డబ్బు ఇస్తావా? ఇయ్యవా" అన్నాడు సత్యం

"బాబూ ఈనాటివాణ్ణి కాదు. మీ తాతగారి రోజులనుంచీ ఈ గడ్డను నమ్ముకొని ఉన్నాను. ఎంత పొలం? ఎంత పొలం— ఇయాల మీ వాటా నాలుగెకరాలు తప్పితే మిగతాదంతా అందరూ అమ్ముకున్నారు."

"ఇదంతా ఇప్పుడెందుకూ. నాకు అవసరంగా రెండువందలు కావాలి" అన్నాడు సత్యం.

"కావాలంటే పట్టుకుపోదురుగాని. బాబూ నన్నుమాత్రం ఓ కంట కనిపెట్టి ఉండు. ఏం చినబాబుగారూ మాట్లాడరేం? అబ్బాయిగోరికి రెండొందలు కావాలంట" అన్నాడు కోటయ్య రామయ్యగారివంక చూస్తూ.

"నేను చెప్పేదేమున్నదీ. నేను ఉత్తరం రాసినట్లు చెయ్యి. డబ్బంతా ఇటు ఇవ్వు. నేను వెళ్లాలి. బస్సుకు టైమవుతున్నది" అన్నాడు రామయ్యగారు.

"అదేంటి బాబూ అట్లా అంటారూ? పెద్దబ్బాయిగారు డబ్బుకావాలంటుండారు. ఆరికి రెండువందలు ఇస్తాను. మిగితాది మీరు తీసుకెళ్లండి" అన్నాడు కోటయ్య.

ప్రఖ్యాత ఫ్రెంచి నవలాకారుడు

విక్టర్ హ్యూగో రచించిన

★ ఘంటారావం ★

నవలకు పుస్తకరూపంలో తెనుగు అనువాదం

అనువాదకులు : సూరంపూడి సీతారామ్

వెల రు. 1-8-0 పోస్టుఖర్చులు ప్రత్యేకము.

ఆంధ్ర గ్రంథ మాల, మద్రాసు-1

★ విచిత్ర వ్యక్తి ★

మూలం : మార్క్ట్వేన్

అనువాదం : నండూరి రామమోహనరావు

వెల రూ. 1-8-0

పోస్టు ఖర్చులు ప్రత్యేకం

ఆంధ్ర గ్రంథమాల, ★ మద్రాసు-1.

★ కదుల్తున్న కుదురు ★

"మరి వాడి వాటాకి రెండు వందలూ ఎట్లా వస్తయ్" అన్నాడు రామయ్యగారు.

"చినబాబూ నేను మీకు చెప్పేవాణ్ణి కాను. నాయనగారి రోజులనుంచీ పాలం చేస్తున్నవాణ్ణి. మిమ్మల్ని ఎత్తుకు తిరిగాను. ఇన్నాళ్ళనుంచీ పెద్దబ్బాయిగారికి ఏమీ ఇయ్యలేదుగా. ఈసారి రెండువందలూ ఇయ్యండి" అన్నాడు కోటయ్య.

"ఏమీ ఇవ్వకుండానే, గాలిలో పెరిగి ఇంతవాడయ్యాడురా వాడు. మహా చెపుతున్నావ్. వాడి చదువుకోసం ఎన్ని తిప్పలు పడ్డానో, వాడు నన్ను ఎన్ని అవస్థలు పెట్టాడో అదంతా ఇప్పుడెందుకులే."

"బాబూ తప్పొద్దా? ఎంత చెడ్డా ఆయన మీ పెద్దకొడుకు. మీరు ఆయనను కన్నోరు. తప్పేదేంలేదు బాబూ. ఆనాడు వలభయి ఎకరాలు పంచుకునేప్పుడు ఎంత గోల పడ్డారో అంత గోలా ఈనాడూ ఎందుకు బాబూ చదువు సంధ్యలు చెప్పిస్తే ఆయనగారు మాత్రం ఏం కాదు చేశాడూ? పట్నంలో పెద ఉద్యోగం చేస్తుండాడు. బెజవాడలో ఎవరినడిగినా సత్యంగారి సంగతి చెప్పుతారు"

కోటయ్య ఇంటిదగ్గరకూడా తండ్రీ కొడుకూ ఒకరినొకరు పలకరించుకోలేదు. సత్యం రెండు వందలరూపాయలూ తీసుకొని బెజవాడ వెళ్ళిపోయాడు. రామయ్యగారు నాలుగువందలూ తీసుకుని గోటు కోటయ్యనూ సత్యాన్ని తెగతిట్టి కుంటూరు చేరుకున్నాడు.

7

"భాగ్యమ్మ సంగతి ఏంచేద్దాంరా" అన్నాడు రామయ్యగారు మూడవ వాడితో.

"ఇన్నాళ్ళూ ఎట్లా జరిగిందో ఇక ముందూ అట్లాగే జరుగుతుంది" అన్నాడు మూడవవాడు.

"ఎట్లా జరుగుతుందీ? నా పింఛనూ, నీ జీతమూ, ఆ పంటమీద వచ్చేదీ మనందరికీ చాలడంలేదు. దాని మామగారు దానికి ఇచ్చేదేమిటో తేల్చుకొందాం."

"అట్లాగే తేల్చుకుందాం"

సంపూర్ణ శరత్ సాహిత్యం
* 40 పుస్తకాలలోనూ.
14 సంపుటములుగానూ...
వెలువడినాయి / వివరాలకు ....
దేశికవితామండలి, విజయవాడ 2

"ఏమిటి తేల్చుకునేది" అంటూ భాస్కరం వచ్చాడు అంతలో.

"అదే భాగ్యమ్మ మామగారు దానికి మరో వర్తి ఇస్తాడో ఇవ్వడో కోర్టులో తేల్చుకుందామనుకుంటున్నాను." అన్నాడు రామయ్యగారు.

"అనవసరంగా కోర్టుకు డబ్బు తగలెయ్యడం దేనికీ? ఆయన ఇస్తే మహా ఎంతఇస్తాడూ?" అన్నాడు భాస్కరం.

"ఎంతయినా కాని. ఎన్నాళ్ళు ఊరుకుంటాం?" అన్నాడు మూడవవాడు.

"ఇదేం ఆలోచనరా బుల్లెన్నయ్యా ఎన్నాళ్ళయినా నీ ఆలోచన మారదేం?" అన్నాడు భాస్కరం

"పోనీ లెద్దూ... నేను మారకపోతే మారకపోయాను. నువ్వు మారావుగా? పెద్దన్నయ్య.శిష్యుడి వయావుగా. నన్ను ఇట్లాగే ఉండనియ్" అన్నాడు మూడవ వాడు.

"ఉండనియ్యక నేనేం చెయ్యగలనులే. కాని, అనవసరంగా ఎవరికో శిష్యుడి వయావ్ అని పదిసార్లు అని నన్ను అవమానించలేవు. న్యాయంగా పెద్దన్నయ్యకు రావలసిన పొలం ఇవ్వడానికి రసాభాస చేశాం. ఈనాడు భాగ్యమ్మ వాటాకోసం దాని మామగారిమీద దావా వేస్తామంటున్నాం బావ పోయింతరువాత భాగ్యమ్మ మీద దాని మామగారికి ఎంత శ్రద్ధ ఉంటుందో పెద్దన్నయ్యమీద నాన్నకూ అంత శ్రద్ధే ఉన్నది"

"అవాకులూ చెవాకులూ వాగకు. భాగ్యమ్మ మామగారితో పోల్చుతున్నావా నన్ను. సిగ్గు ఎట్లా లేదురా నీకు నేను పిల్లలకు చదువు చెప్పించలేదా? పెండ్లి చెయ్య లేదా? ఏ విషయంలో లోపంచేశానోయ్" అన్నాడు రామయ్యగారు.

"ఇవన్నీ భాగ్యమ్మ మామగారుకూడా చేశాడు. కాని అసలు సంగతి ఆస్తి సంగతి. ఆ విషయంలో మీ ఇద్దరూ ఒకటే నంటున్నాను." అన్నాడు భాస్కరం.

"ఏం ఆస్తిసంగతికి ఏమి వచ్చిందీ? ఎవరిది వారు తీసుకొంటూనే ఉన్నారుగా" అన్నాడు రామయ్యగారు.

"ఆ తీసుకొంటున్నారు. అంతే కాని నువ్వు ఇవ్వలేదు. ముష్టి ముప్ఫైతిక ఎకరం పంచిఇచ్చి ఆమాట నిలపెట్టుకోలేక పోయావ్. నిన్ననడం దేనికిలే? ఇదంతా మా అదృష్టం." అన్నాడు భాస్కరం.

"ఏం నాయనా అదృష్టానికి ఏమి వచ్చింది. చేతనయినంతవరకు చదువు చెప్పించాను. మీ రెక్కలమీద మీరు బతుకుతున్నారు."

"అవును చేశావు. కాదనటంలేదు. చెయ్యాలన్న సరదాకొద్దీ చేశావు. అంతేగాని మాకు కూడా కొన్ని ధర్మాలుంటవని తెలుసుకోలేక పోయావ్. సంప్రదాయం అనేదాన్ని పట్టుకు వేళ్ళాడావు. ఆ సంప్రదాయంకూడా పూర్తిగా నీకు తెలియదు. తమాషా యేమిటంటే పిల్లలు సంపాదించి పెట్టాలని నీ కోరిక. కాని, వాళ్ళు ఇంకా సంపాదన మొదలుపెట్టకముందే పెళ్ళిళ్ళు చేశావు. వాళ్ళూ అదో రకమైన ఉత్సాహంలోపడి తమ సంగతి తాము చూచుకోలేక సతమతమవుతున్న రోజులలో వాళ్ళు నీకు సంపాదించి పెట్టలేదని సాధించావు ఇంకా సాధిస్తున్నావ్. పైగా అటువంటి కోరిక నీకులేదని దబాయిస్తావ్..."

"అయిపోయిందిగా, నా తరం అయిపోయింది. ఇక మీరు చెయ్యండి చూస్తాను." అన్నాడు రామయ్యగారు.

"అక్కడే ఉన్నది చిక్కంతా. నీకు పదెకరాల పొలం వచ్చింది నువ్వు మాకేమి ఇచ్చావ్? తలా ఎకరంకూడా ఇవ్వలేదు. పైగా మీరు నాకన్న బాగా చెయ్యండి అంటే..."

"నాలేవోయ్ చదువుకున్నందుకు బాగా నేర్చుకున్నావ్" అన్నాడు మూడవ వాడు

"నేర్చుకోవలసినంత నేర్చుకోలేదనే నా బాధ. భాగ్యమ్మకోసమే వచ్చా. నేను దాన్ని నాతో తీసుకువెళుతున్నా. ఎల్లుండి దానికి మళ్ళీ పెళ్ళి చేస్తున్నా. ఇష్టమయితే మీరు రండి. రాకపోతే మానుకోండి పెళ్ళి అంటే ఆడంబరం ఏమీ ఉండదు. నలుగురు స్నేహితులు వస్తారు. పెళ్ళి చేస్తాం. అందరం కలసి భోంచేస్తాం. రిజిస్టరు ఆఫీసుకువెళ్ళి పెళ్ళి రిజిస్టరు చేస్తాం."

"ఇందుకు భాగ్యం ఒప్పుకుందా?" అన్నాడు రామయ్యగారు.

నపుంసక తైలం
అంగవరములు బలహీనతచెంది చిన్నదైనా తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48 ఏండ్లు ప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ 10/-లు. వి. పి రూ 1-4-0
కావలసినవారు రు 1/4 ముందుగా పంపేది
డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్, మలకపేటబిల్డింగ్స్, హైద్రాబాదు-(దక్కన్)

"సరే బాగుంది. అది ఒప్పుకోకపోతే నాకేంపట్టింది. నా పెళ్ళి నువ్వే చేశావుగా" అన్నాడు భాస్కరం.

"ఇక మీ అమ్మ ఏ నుయ్యో గొయ్యో చూచుకొంటుంది" అన్నాడు రామయ్య గారు.

"మాట్లాడితే అమ్మ నుయ్యో గొయ్యో చూచుకొంటుంది అంటా వెందుకూ? నీకు ఇష్టంలేదని చెప్పరాదూ?"

"నాకు ఇష్టముంటే ఎంత లేకపోతే ఎంత?"

"అసలు సంగతి అది. ఇది నీకు సంబంధించిన విషయం కాదు భాగీ,, రాపోదాం" అంటూ భాస్కరం భాగ్యమ్మను అంటే వాడికంటే పెద్దదీ మిగతా మగపిల్లలకంటె చిన్నది అయిన రామయ్యగారి పెద్దకూతురును వెంటపెట్టుకు వెళ్ళిపోయాడు.

రామయ్యగారు మూడోవాడివంక చూచాడు. మూడోవాడు ఇంటికప్పు వంక చూచాడు, అయిదు నిమిషాలయింతరువాత రామయ్యగారుఅన్నాడు గదా.

"ఇక ఈ నాటకం చాలురా బాబూ. అందరం కలిసిఉందామని శాయశక్తులా ప్రయత్నించాను. అందరూ ఒకచోట ఉండి ఏదో ఉద్యోగాలు చేస్తుంటే వేడి నీళ్ళకు చన్నీళ్లు తోడుగా వుంటయ్ అనుకున్నాను. కాని, అదేమీ పడలేదు. ఇక ఈ వూళ్లో ఎందుకూ నేనూ మీ అమ్మ కంకిపాడు వెళతాం."

"అక్కడ మాత్రం ఎక్కడ ఉంటారు. ఇల్లు అమ్మివేశారుగా" అన్నాడు మూడోవాడు.

"ఫరవాలేదు. ఏదో తంటాలు పడతాను. ఎవరి కీలు వాళ్లు చూచుకోగలరే. రేపుకాక ఎల్లుండి నేను బయలుదేరి వెళతాం." ★

రాజూ - పేద

వెల రు. 2-0-0

తపాల ఖర్చు ప్రత్యేకం.

హకల్ బెరీఫిన్

వెల 2-0-0

ఆంధ్రగ్రంథమాల,

మద్రాసు-1.

4 ఔషధములు చేరి త్వరితంగాను, నిరపాయంగాను మఱియు నిశ్చయంగాను బాధనివారణ నిచ్చును



'అనాసిన్' బాధలకు నాలుగు విధముల నివారణ ఇచ్చుటకు విజ్ఞాన శాస్త్ర రీతిగా చేర్చబడినది. ఎందుకనగా అది కలిసియుండు క్రింది ఔషధములే.

1 క్వినైన్ : అధిక శక్తినిచ్చు ఔషధమని మరియు జ్వర నివారణియని ప్రఖ్యాతిగాంచిన ఔషధ సమ్మేళనం. జ్వరాన్ని తగ్గించడంలో సాటిలేనిది.

2 కఫీన్ : బలహీనానికి మరియు చిక్కిపోయినందులకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.

3 ఫినాసిటిన్ : తీవ్రమైన బాధా నివారణి మరియు జ్వరనివారణియని ఖ్యాతిచెందినది.

4 అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్ : ఇది తలనొప్పి, మరియు అలాటి వివిధ బాధలను పోగొట్టుటకు ఉపయోగబడుచున్నది.

"అనాసిన్" గుండెకు హానిగాని, కడుపులో వికార పెట్టుటగాని చేయదనిగూడా జ్ఞాపకముంచుకొనుడు.'

ఎల్లప్పుడును

'అనాసిన్'

బిళ్లలే

కావలెననికోరండి